విన్నకోట సుశీలాదేవి



# కథ మారింది

కిరీటి స్టేషన్‌కొచ్చేసరికి హౌరామెయిల్ కధలడానికి సిద్ధంగా వుంది. ఒక్క పరుగున వచ్చి ఎదురుగా వున్న పెట్టెలోకి ఎక్కేశాడు?

రైలు బయలుదేరింది?

కిరీటి గట్టిగా వూపిరి పీల్చాడు, సూట్‌కేస్ పుచ్చుకుని కంపార్ట్‌మెంటులోకి వచ్చాడు, ఎక్కువ జనం లేరు.

కిటికీ దగ్గరగా ఒక యువతి కూర్చుని తలొంచుకుని ఏదో పుస్తకం చదువుకుంటోంది, ఆమె ప్రక్కన చిన్నకుర్రాడు పడుకుని నిద్రపోతున్నాడు.

ఆమెకెదురుగా ముసలి దంపతులు కూర్చున్నారు, కిరీటి వాళ్ల దగ్గరకు వెళ్ళాడు.

ఆ ముసలాయన ప్రక్కకు జరిగి కిటికీ ప్రక్కన చోటిచ్చాడు, కిరీటికి చాలా సంతోషం కలిగింది.

యూనివర్సిటీ చెట్ల క్రింద కూర్చుని ఇంగ్లీషు నవలలు చదువుకోవడం రైల్లో కిటికీ ప్రక్కన సీటు సంపాదించడం కిరీటికి ఎంతో ఆనందం కలిగించే విషయాలు.

సీటులో స్థిమితంగా కూర్చుని తన కెదురుగా కూర్చున్న యువతిని మరోసారి చూశాడు, ఆవిడ తలొంచుకుని చదువు కుంటూనే వుంది.

కిరీటి సీటు వెనక్కి ఆనుకుని కిటికీలో నుండి బయటకు చూస్తూ కూర్చున్నాడు.

ట్రైయిన్ విశాఖపట్నం పొలిమేరల్ని దాటుతోంది. రైలుతో పాటు కదుల్తున్న చెట్లనీ, ఇళ్ళనీ చూస్తోంటే అతనికి హఠాత్తుగా రాత్రి వదిన అతనితో అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి.

రాత్రి పది గంటల వేళ.

"కిరీటీ" అంటూ అతని గదిలోకి వచ్చింది వదిన.

"ఏమిటి వదినా!" అనడిగాడు కిరీటి.

"రేపేనా? నువ్వు వెళ్లేది?"

"అవును? కాన్వకేషన్ అయింది. నాకు పి.హెచ్.డి. డిగ్రీ వచ్చింది: అదీకాక నా లీవుకూడా అయిపోయింది. రేపు వెళ్లి నేను కాలేజీలో చేరాలి?" అన్నాడు.

ఆవిడ క్షణం ఆగి మెల్లగా అంది "నీకో విషయం చెప్పాలనుకుంటున్నాను కిరీటీ?"

కిరీటి నవ్వాడు.

"ఏమిటి వదినా: చెప్పు ఎందుకు సంశయం? నీ మాట ఎప్పుడైనా కాదన్నానా!"

"నువ్వు పావనిని పెళ్లి చేసుకోవాలి"?

కిరీటి తెల్లబోయాడు?

"పావనినా!"

"అవును కిరీటి: పావని నాపిన్నికూతురైనా మేమిద్దరం స్వంత అక్కచెల్లెళ్లలా మెలిగాం? పావని చదువుకుంది, అందంగా వుంటుంది: నువ్వు దాన్ని చూసేవుంటావు?"

"అవును చూశాను?" అని ఊరుకున్నాడు. "కాని కిరీటి నీకు వాళ్లేమీ కట్నం ఇవ్వలేరు. మాబాబాయ్ చాలా బీదవాడు".

"ఛ ఏం మాట వదినా? నేనెప్పుడైనా కట్నం కావాలని నీకు చెప్పానా!"

"కులం వేరని సందేహిస్తున్నావా!"

"నాకు కులాల పట్టింపు లేదని నీకూ తెలుసు" అన్నాడు.

"అయితే ఒప్పుకున్నట్లేనా!"

కిరీటి మాట్లాడలేదు?

"తొందరలేదు కిరీటీ ఆలోచించుకుని వుత్తరం వ్రాయి"

"అలాగే వదినా" అని మాటిచ్చి, వచ్చేశాడు? ఆ విషయమంతా జ్ఞాపకం వచ్చి కిరీటి చిన్నగా నిట్టూర్చాడు.

వదినకి మాటైతే ఇచ్చాడు గానీ తను పావనిని చేసుకోగలడా!

ఊహూ.....తన వల్ల కాదు.

అలాగని వదిన మనస్సు నొప్పించడమూ లేదు. వదినకి తనంటే ప్రాణం, ఆమె మాట కాదంటే ఎంతో బాధ పడుతుంది. ఏంచెయ్యాలిప్పుడు

ఒకే ఒక మార్గం వుంది.

అసలు విషయం వదినకు చెప్పాలి?

"వదినా? నేను పావనినే కాదు, అసలు వివాహమే చేసుకోలేను. కారణం చెప్పనా? నేను ఒక అమ్మాయిని ప్రేమించాను, ఆమెనే పెళ్లి చేసుకోవాలనుకున్నాను. ఆమెతోడిదే నా లోకమనుకున్నాను.

కానీ చివరకు ఆమె నా కలల్ని నాశనం చేసి వెళ్ళిపోయింది, నా బ్రతుకును ఎడారి చేసింది, నా హృదయాన్ని శూన్యం చేసింది.

ఈ శూన్యగృహంలోకి మరో స్త్రీ ఎలా ప్రవేశించగలదు? ఎడారిలోకి వసంతం రావడం సాధ్యమేనా! చెప్పు వదినా? అని ఆమెతో చెప్తాడు.

వదిన తనని అర్థం చేసుకుంటుంది. కాని అమ్మ గొడవే ఎక్కువగా వుంది, పెళ్లి చేసుకోకపోతే కాశీ వెళ్లిపోతానంటూ బెదిరిస్తోంది. అమ్మని ఎలా సమాధాన పరచాలో అర్థంకాకుండా వుంది. అనుకున్నాడు కిరీటి

ఇంతలో—

కెవ్వున ఏడుపు విన్పించింది.

కిరీటి తలత్రిప్పి చూశాడు. ఆ కుర్రాడు నిద్రనుండి లేచినట్లున్నాడు: ఆబాబుని ఒళ్లోకి తీసుకుంటోంది ఆయువతి?

కిరీటి ఆమె వేపు చూసి వులిక్కిపడ్డాడు. ఈమె.....ఎవరు!.....అతని గుండె తీవ్రంగా స్పందించసాగింది: ఆమె ముఖంలోకే గుచ్చిగుచ్చి చూడసాగాడు.

**కిరీటి ఆమెవేపు చూసి వులిక్కిపడ్డాడు. ఆమె ఎవరు!....అతని గుండె తీవ్రంగా స్పందించసాగింది. ఆమె ముఖంలోకే గుచ్చిగుచ్చి చూడసాగాడు. గాలికెగురుతున్న కొంగుని భుజం చుట్టూ లాక్కుంటూ ఆమె కిరీటి వైపు చూసింది. —ఆమె కళ్ళు వెడల్పు అయ్యాయి.**

గాలికెగురుతున్న కొంగుని భుజం చుట్టూ లాక్కుంటూ ఆమె తలెత్తి కిరీటి వేపు చూసింది. ఆశ్చర్యంతో ఆమె కళ్లు వెడల్పు అయ్యాయి.

"మీరు...?" సందేహంగా చూసిందామె:

"మీరు జ్యోత్స్న కదూ"? కిరీటి కంఠంలో ఆశ్చర్యం, ఆనందం ధ్వనించాయి

"అవును...మీరు..."?

"నాపేరు కిరీటి....మాది విజయవాడ":

"మిమ్మల్నెక్కడో చూశాను"? ఆమె గుర్తుకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తోంది.

"మూడేళ్ల క్రితం నేను మాబాబాయి మీ ఇంటికొచ్చాం" అన్నాడు కిరీటి.

ఆమెకు జ్ఞాపకం వచ్చింది? అవునన్నట్లు తలూపింది? కిరీటి ఆమె వేపే చూడసాగాడు అలా చూస్తున్న అతని మనసులో మూడు సంవత్సరాల క్రితం నాటి సంఘటనలు మెదిలాయి?

* * *

"కిరీటి బాబాయ్ వచ్చాడురా?" కిరీటి. కాలేజీ నుండి రాగానే కాఫీతో పాటు—వార్త అందించింది తల్లి.

"అలాగా? ఏరి!"

"బయటికి వెళ్లాడు. ఇంతకీ రేపు నువ్వు కాలేజీకి శెలవు పెట్టావా?లేదా!

కిరీటి ఆశ్చర్యంగా చూశాడు?

"ఎందుకూ!" అనడిగాడు?

ఈ సారి ఆశ్చర్యపోవడం తల్లి వంతయింది

"అదేమిట్రా: రేపు అమలాపురం అమ్మాయిని చూడటానికి వెళ్లొద్దా?"

అప్పుడు జ్ఞాపకం వచ్చింది కిరీటికి తాను రేపు పెళ్లి చూపులకు వెళ్లాలని.

బాబాయ్ వారంరోజుల క్రితం ఈ విషయం గురించి వుత్తరం వ్రాశాడు కానీ స్టూడెంట్స్ కోసం నోట్సులు ప్రిపేర్ చేసే హడావుడిలో తనే మర్చిపోయాడు.

"ఏరా, శెలవు పెట్టలేదు కదూ? నాకు తెలుసు నీకు కాలేజీ పాఠాలు తప్ప మరొకటి గుర్తుండవని," నిష్ఠురంగా అంది అమ్మ?

"ఫర్వా లేదులే అమ్మా, రేపు ఎవరిచేతనైనా లీవు లెటర్ పంపిస్తాలే?" అంటూ కిరీటి కుర్చీలో నుండి లేచాడు.

సరేగాని నువ్వెక్కడకి టెన్నిస్‌కా!"

లేదమ్మ కాస్త రాసుకోవాలి?" అని కిరీటి హాల్లోంచి తన గదిలోకి వచ్చి కూర్చున్నాడు.

పుస్తకం తీసి చదవసాగాడు గానీ ఒక్క అక్షరం కూడా తలకెక్కలేదు:

మనసు 'పెళ్లిచూపుల్ని' గూర్చి ఆలోచిస్తోంది?

"రేపు తన పెళ్లిచూపులు"



అమ్మాయి ఎలా వుంటుంటో!

బాబాయ్ ఉత్తరంలో అమ్మాయి బాగా వుంటుందని వ్రాశాడు.

అయితే—అమ్మాయి చాలా బాగుంటుంది. తనకి తప్ప కుండా నచ్చుతుంది. ఇక తామిద్దరికీ పెళ్లయిపోతుంది

ఆలోచిస్తున్న కిరీటి మనస్సంతా తీయని భావాలతో నిండిపోయింది.

ఆ అమ్మాయికీ తనకీ పెళ్లి

ఎంత విచిత్రం?

ఇన్నేళ్ళా ఆమె ఎక్కడో పెరిగింది: తనకామ్మాయి పరిచయమైనా లేదు కానీ రేపు వెళ్లి ఆమెని చూస్తాడు: ఆమె తనకి నచ్చుతుంది: ఆ తర్వాత ఆమె తన సొంతమై పోతుంది.

తన జీవితం కొత్తమలుపు తిరుగుతుంది?

తన ఆశయాలకు రూపం ఇస్తుంది: తన కలల్ని నిజం చేస్తుంది? తనని గొప్పవాడిని చేస్తుంది:

ఆమె తనఅర్ధాంగి....ఆమెసుఖం దుఃఖం ఎక్కడిది! ఆమె సుఖం కోసం తనేదైనా చేస్తాడు.

"కిరీటీ"

తల్లి లోపలికి వచ్చింది:

"అదేమిఅట్లా చీకట్లో కూర్చున్నావే?" అంటూ ఆవిడ లైటువేసింది.

కుర్చీలో కూర్చుని చదువుతూంటే అలాగే నిద్రపట్టేసిందమ్మా?" అబద్ధమాడాడు కిరీటి.

"రా. భోజనం చేద్దువుగాని"

కిరీటి లేచి తల్లి వెంట లోపలికి నడిచాడు?

* * *

మర్నాడు వుదయం కిరీటి అతని బాబాయ్ అమలాపురంలో బస్సు దిగారు, బయటికొచ్చి రిక్షా ఎక్కి తెలిసిన వాళ్లింటికెళ్లారు.

ఆ సాయంత్రం ఇద్దరూ కలిసి పెళ్లి చూపులకు వెళ్లారు: పెళ్లివారు ఎంతో మర్యాద చేశారు.

కానీ కిరీటి వాళ్ల మర్యాదల్నిగానీ, ఆ హాలు అలంకారణ గానీ గమనించడం లేదు.

ఎప్పుడెప్పుడు ఆమెని చూస్తానా అని అతని మనస్సు కొట్టుకు పోసాగింది.

చాలా సేపటికి ఆమె వచ్చి అతని కెదురుగా వున్న కుర్చీలో కూర్చుంది.

కిరీటి ఆమె ముఖంలోకి పరిశీలనగా చూశాడు. అంతా నేను వూహించినట్లుగానేవుది. అదనంగా బుగ్గ మీద చిన్నపుట్టుమచ్చ ఆముఖానికి ఎంతో అందం తెచ్చి పెట్టింది అనుకుంటూ ఆనందించాడు

ఆమెపై నుండి చూపులు మరుల్చుకోలేకపోయాడు కిరీటి?

కొద్దిసేపు కూర్చుని ఆమె లేచింది. లోపలికెడుతూ వెనుదిరిగి కిరీటివేపు చూసి చిన్నగా నవ్వింది?

వెన్నెల విరిసినట్లుయింది?

ఆమె లోపలికి వెళ్లిపోయింది?

కిరీటికి అంతా శూన్యంగా అన్పించంది, కానీవెంటనే తనని తాను సమాధానపరుచుకున్నాడు?

నాకెందుకు దిగులు? ఆమె నా స్వంతంకాబోతోంది: ఆమె సౌందర్యమంతా నాకౌగిలిలో కరిగి, కరిగి నాలో లీనమైపోతుంది.

ఈ రాత్రికే మా పెళ్లి జరిగితే ఎంత బాగుండును! పెద్దవాళ్ల చాదస్తాలతో చంపుతారు.

కిరీటి మనస్సులో విసుకున్నాడు.

"కిరీటి? వెడదాం రా."

బాబాయ్ పిలుపుతో తప్పని సరిగా లేచాడు కిరీటి. మళ్లీ ఆ అమ్మాయి కనబడుతుందేమోనని చుట్టూ చూశాడు. కానీ ఎక్కడా కనిపించలేదు. నిరాశగా అడుగులు వేశాడు కిరీటి.

ఆ రాత్రి తిరిగి విజయవాడ వచ్చారు.

"అమ్మాయి ఎలా వుందిరా కిరీటీ?" తల్లి అడిగింది.

కిరీటి నచ్చిందన్నట్లు తలూపాడు.

తల్లి నవ్వింది.

ఆ నవ్వు చల్లగా వెన్నెల్లా అతని మనస్సుని తాకింది. తాకి ఆమెజప్తికి తెచ్చింది.

ఆమె పేరు జ్యోత్స్న, ఎంత చక్కటి పేరు అనుకున్నాడు కిరీటి?

ఆ మర్నాడు ప్రతి పుస్తకం మీద ఆమె పేరు, తన పేరు కలిపి వ్రాసుకున్నాడు. వాటిని పదేపదే చదువుకుని మురిసి పోయాడు?

ఇంట్లో వున్నా కాలేజీలో పాఠాలు చెప్తున్నా, టెన్నిస్ ఆడుతున్నా ఆమే జ్ఞాపకం వచ్చేది.

ఇప్పుడేం చేస్తోందో! నా గురించే ఆలోచిస్తోందా! రేపు పెళ్లయ్యాక———నన్ను చూడగానే ఏమనుకుందో అడగాలి ఆమె కోరికలు, అభిరుచులు తెలుసుకోవాలి? హనీమూన్‌కి ఆమెకిష్టమైన చోటికి వెళ్లాలి?



## కొత్త శిక్షలు

యమధర్మరాజు చిత్రగుప్తుడితో అంటున్నాడు


"చిత్రగుప్తా! నాకో కొత్త ఆలోచన వచ్చింది. ఇకనించీ పాపాత్ములను కొత్త పద్ధతిలో శిక్షించ దలచుకున్నాను"

"ఏమిటి ప్రభూ అది"

"ఆఁ... ఏంలేదు భూలోకంలో మధ్యాహ్న భోజనం తినిపించి రేషన్ క్యూలో నిలబెట్టి సాయంత్రం తెలుగుసినిమా చూపించదల్చు కున్నా" చెప్పాడు యముడు.

-కె. సుజాత (భువనగిరి)

## చివ్వ



ఇలా కిరీటి ఆలోచనలు అనంతంగా సాగిపోయేవి.

వారం గడిచింది!

రోజూ కాలేజీనుండి రాగానే తల్లిని ఏవైనా ఉత్తరాలొచ్చాయా! అని అడిగేవాడు.

"లేవురా?"

ఆ సమాధానం వినేసరికి నిరాశ కలిగేది.

ఇంకా పుత్తరం రాకపోవడమేమిటి! బాబాయ్ వాళ్ల కీపాటికి తన అంగీకారం తెలిపి వుంటాడే! బహుశ రేపువస్తుందేమో? అనుకుంటూ తృప్తి పడేవాడు?

మరో మూడురోజులు తర్వాత కిరీటి కాలేజీ నుండి వచ్చేసరికి హాల్లో బాబాయ్‌కూర్చుని తల్లితోమాట్లాడుతున్నాడు.

ఆయన్ని చూడగానే కిరీటి గుండె ఝల్లుమన్నట్లయింది. బాబాయ్ శుభవార్త తెచ్చి వుంటాడు అనుకుంటూ లోపలికొచ్చి—

"బాబయ్? ఎప్పుడొచ్చావ్" అంటూ పలకరించాడు.

"ఇప్పుడేరా?"

కిరీటి తన గదిలోకి వెళ్లాడు

చేతిలోని పుస్తకాలు టేబిల్ మీద పెట్టి బట్టలు మార్చు కుంటోంటే తల్లి కాఫీ తెచ్చి పెట్టింది.

కిరీటి తల్లి ముఖంలోకి చూశాడు. ఆమె మామూలుగా వుంది. ఆమె మరో కప్పుతో హాల్లోకి వచ్చింది కిరీటి కూడా ఆమె వెనకాలే వచ్చాడు. బాబాయ్ కాఫీ తాగే వరకూ ఓపిక పట్టాడు.

అప్పటికీ ఆయన నోరు విప్పకపోయేసరికి, కిరీటి కోపపం వచ్చింది? 'ఛ ఈ పెద్దలకి పిల్లల ఆరాటం తెలీదు' అని విసుకున్నాడు.

ఇక కిరీటి అగలేక తనే అడిగాడు "బాబాయ్ వాళ్ల దగ్గర్నించి వుత్తరంవచ్చిందా!"

ఆడపిల్లలా ఏవిటీ వీడికింత తొందర అనుకుంటాడేమో బాబాయ్? కానీ అనుభూతికి అమ్మాయి అయినా, అబ్బాయి అయినా ఒకటే కదా?.

"వచ్చిందిరా?" అంటూ బాబాయ్ జేబులో నుండి వుత్తరం తీసి కిరీటికి ఇచ్చాడు.

కిరీటి ఆత్రంగా విప్పాడు.

దానిలో నాలుగే వాక్యాలున్నాయి.

"నిన్ననే మాకొక విషయం తెలిసింది. కిరీటి అన్నగారు వితంతువుని చేసుకున్నారుట, అదీ కాక ఆమెది వేరే కులంట; మాకు అన్నిటికంటె కుటుంబ సాంప్రదాయం ముఖ్యం? మా అమ్మాని అటువంటి కుటుంబంలోకి పంపించడం నాకిష్టం లేదు.

సీతారామయ్య

ఆ వుత్తరం చదవగానే కిరీటి ఒళ్లు భగభగ మండింది.

వాళ్లకెంత గర్వం! కుటుంబం— సంప్రదాయంట. సంప్రదాయమంటే సాటి మనిషిని నిరసించడమా, అనుకుంటూ ఆ వుత్తరం చింపి పోగులు పెట్టాడు కిరీటి.

పోనీలేరా కిరీటి! బాధపడకు అటువంటి మూర్ఖులతో సంబంధం తప్పిపోయినందుకు సంతోషించాలి, అయినా నీకేం నువ్వు మగాడివి దీనికి మించిన సంబంధం నీ కాళ్లదగ్గరకు వస్తుంది!" బాబాయ్ అన్నాడు.



## ధర్మం

రోడ్డువారగా ఓ ముష్టివాడు కూర్చున్నాడు. అటుగా పోతున్న ఆసామీని ఉద్దేశించి.

"బాబూ! ధర్మం... బాబూ! ధర్మం" అని అరిచాడు

ఆ వ్యక్తి ఆగకుండానే "చాల్లేవయ్యా! ఈ రోజుల్లో ధర్మం ఎక్కడిదీ?" అంటూ కదిలిపోయాడు.

-ఎమ్. ఎస్ రెడ్డి కొవ్వూరు

కిరీటి మౌనంగా వురడిపోయాడు.

బాబాయ్ మర్నాడు బస్సెక్కుతూ "ఇక ఈ విషయాన్ని మరిచిపోరా కిరీటి" అన్నాడాయన

"అలాగే"

బాబాయ్‌కి మాటైతే ఇచ్చాడుగానీ జ్యోత్స్నని మర్చిపోవడం అతనికసాధ్యమైంది!

జ్యోత్స్న........

తన ఇరవై ఎనిమిదేళ్ల జీవితంలో తనను మొదటిసారిగా కదిలించిన స్త్రీజ్యోత్స్న!

తన హృదయాన్ని స్పందింపచేసినరాగజ్యోత్స్న.

హఠాత్తుగా అతనికొక ఆలోచన వచ్చింది!

ఇది జ్యోత్స్న తండ్రి వ్రాసిన వుత్తరం జ్యోత్స్ననే విషయం తెలిసివుండదు! ఆమెకీ తనంటే చాలా ఇష్టం ఆరోజులోపలికెడ్తూ తన వేపు చూసిన చూపు ఎప్పటికీ మరచిపోలేదు.

జ్యోత్స్నకీ విషయం తెలియచేయాలన్పించింది.

మర్నాడే జ్యోత్స్న పేర రిజిష్టరులెటరు వ్రాశాడు.

మూడోనాటికే జ్యోత్స్న దగ్గరినుండి జవాబు వచ్చింది.


"నాన్నగారి అభిప్రాయమే నాది నేను మిమ్మల్ని చేసుకోలేను!"

కిరీటి వుత్తరం మడిచాడు అతనికి కోపం రాలేదు బాధ కలగలేదు.

'తానుఇటువంటి స్త్రీ నా ప్రేమించింది!'

ఈ దీవింపు

Srinivas



అనుకున్నాడు.

'నాన్నగారి అభిప్రాయమే నాదీట' అంటే తన అన్నయ్య వితంతువుని చేసుకోగానే తమ కుటుంబం— భ్రష్టమైపోయిందా?

చదువుకున్న జ్యోత్స్న సంస్కారం ఇదేనా?

స్త్రీ గా జ్యోత్స్న అనాల్సిన మాటేనా ఇది!

జ్యోత్స్నలాటి స్త్రీ లే ఇలా ప్రవర్తిస్తే ఇక స్త్రీ జాతికి విముక్తి ఎప్పుడు?

కిరీటి ఆలోచనల్లో అతని వదిన మెదిలింది.

వదిన ఎంత మంచిది?

వదిన పెళ్లయిన నెలరోజులకే వితంతువయింది. ఆమెకీ, అన్నయ్య ఆఫీసులోనే వుద్యోగం, అన్నయ్య,అమ్మ అంగీకారంతోనే ఆమెని పెళ్లిచేసుకున్నాడు.

"నేను కూతురు లేని లోటు మీవదినతో తీరిపోయిందిరా!"

కిరీటి అమ్మ ఎప్పుడూ అనేది.

అమ్మ కున్న విశాలహృదయం జ్యోత్స్నకి లేకపోయింది.

"జ్యోత్స్న నువ్వు నాకింత అన్యాం చేసినా నీమీద కోపం లేదు. అంతేకాదు నిన్ను మర్చిపోవడం కూడా నాకసాధ్యం!" అనుకున్నాడు కిరీటి బాధగా!

* * *

"టికెట్సప్లీజ్"

టికెట్ కలెక్టర్ పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు కిరీటి!

టిక్కెట్టు చూపించాడు కిరీటి! జ్యోత్స్న టిక్కెట్టు కూడా చూసి అతడు వెళ్లిపోయాడు.

కిరీటి జ్యోత్స్న వేపు చూశాడు అప్పటికంటె తెల్లబడింది, కొద్దిగా లావయింది కూడా!.

"మీరు వైజాగ్ నుండి వస్తున్నారా? జ్యోత్స్న అడిగింది.

"ఆ! మొన్న జరిగిన కాన్వాకేషన్‌లో నాకు పి.హెచ్.డి డిగ్రీ వచ్చింది.".

"అలాగా! కంగ్రాట్యులేషన్స్"

"థాంక్స్"

క్షణం ఆగి కిరీటి అడిగాడు.

"జ్యోత్స్నగారూ, మీవారేం చేస్తున్నారు?

ఆ ప్రశ్నలో జ్యోత్స్న ముఖం నల్లబడింది.

"ఆయన బాబు పుట్టిన మూడునెలలకి స్కూటర్ యాక్సిడెంట్‌లో చనిపోయారు!" జ్యోత్స్న గొంతు దుఃఖంతో పూడుకుపోయింది.

కిరీటి మనస్సు చివుక్కుమంది.

"అయామ్ సారీ!" అన్నాడు విచారంగా.

ఆతర్వాత కిరీటికి ఇంకేం మాట్లాడాలో తోచలేదు బయటికి చూస్తూ కూర్చున్నాడు.


కొద్ది క్షణాలు గడిచాయి. జ్యోత్స్న హఠాత్తుగా అంది.

"కిరీటిగారూ, ఆరోజు మీ అన్నయ్య వితంతువుని—అందునా వేరే కులం అమ్మాయిని చేసుకున్నాడని నిందించాను: మూర్ఖత్వంతో మిమ్మల్ని కాదన్నాను, కానీ ఈ రోజు నాకళ్లు తెరుచుకున్నాయంటే నాకీ ఒంటరితనం భయంకరంగా వుంది. భరించలేకుండా వున్నానండీ."

ఉద్వేగంగా అంది.

## పనిలోకి రాకు

జోకులిత.






## సుత్తికొట్టడం

మీనాక్షి; కామాక్షి మాట్లాడుకుంటున్నారు

"సుత్తికొట్టడంలో మీవారు సిద్ధహస్తులా' అయితే మీవారికి మంచి వాక్చాతుర్యం వుందన్నమాట!" అంది మీనాక్షి.

"అదేంకాదు. మావారు జడ్జి..." అంది కామాక్షి

-ఎం.ఎస్ రెడ్డి (కొవ్వూరు)

కిరీటి ఆమె వేపు ఆశ్చర్యంగా చూశాడు.

తిరిగి జ్యోత్స్న అంది "ఈ శిథిలాలయంలోకి ఏదేవుడైనా ప్రవేశిస్తే...ఎంత బాగుండునో కదా!"

ఆశగా అంటున్న ఆమె మాటల్లోని అభిప్రాయం కిరీటికి అర్ధమైంది.

"స్వార్ధమంటే ఇదేకదా" అనుకున్నాడు. ఏదైనా తనదాకా వస్తేగానీ తెలీదు ఈ మనుషులకు.

కిరీటి ఇక అక్కడ ఒక్క క్షణం కూడాకూర్చోలేకపోయాడు.

రైలు ఏదో స్టేషన్‌లో ఆగింది!

"మీకు వివాహమైందా? జ్యోత్స్న కిరీటిని అడిగింది ఆమె కళ్ళల్లో...ఏదో ఆశ.....అభ్యర్ధన...కిరీటి తల తిప్పేశాడు.

"ఆ అయింది నాభార్య పేరుపావని!" అంటూ చటుక్కున లేచి సూట్‌కేస్ అందుకున్నాడు..

"అదేమిటి ఇక్కడ దిగుతున్నారే! మీది విజయవాడ కదూ!".

జ్యోత్స్న అడిగింది.

"అవును...కానీ నాకిక్కడ పనివుంది!" తడబడుతూ చెప్పి...

గబగబా కంపార్టుమెంటు నుండి కిందకి దిగాడు కిరీటి..:

జనంలో కలిసిపోతున్న కిరీటివేపు—నీళ్లు నిండిన కళ్లతో చూస్తూ వుండిపోయింది జ్యోత్స్న!.